క్లుప్తంగా

ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు


పట్నం వద్ద మంత్రి హరీశ్‌రావు, తదితరులు

బెజ్జంకి(సిద్దిపేట): బీరప్ప స్వామి ఆశీర్వాదంతో అందరూ సంతోషంగా ఉండాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆకాంక్షించారు. మంత్రి స్వగ్రామమైన మండలంలోని తోటపల్లిలో బీరప్పస్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన వేడుకల్లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్‌లతో కలిసి ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాట తప్పకుండా నిలబడే విశ్వాసమైన వ్యక్తులు కురమలని కొనియాడారు. కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, సర్పంచ్ నర్సింగారావు, ఎంపీటీసీ లక్ష్మి, కురుమ సంఘం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం


మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని శ్రీసీతారామ ఉమామహేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రావాలని మంత్రి హరీశ్‌రావుకు బుధవారం గజ్వేల్ పట్టణ ప్రముఖులు ఆహ్వాన పత్రికను అందజేశారు. పట్టణంలోని అతి పురాతనమైన శ్రీసీతారామ ఉమామహేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఈనెల 11, 12, 13 తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు, మఠం శివకుమార్, మఠం నవీన్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్‌రావు, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి హరీశ్‌రావుతో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతలకు వారు ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఘనంగా పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ


పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): యజ్ఞయాగాలు జరిగిన ప్రాంతాలు సుభిక్షంగా ఉంటాయని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండలంలోని లకుడారం మధిర కోలో నివంపులో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బుధవారం ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డితో పాటు ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమార్, మధు, యాదగిరి, సర్పంచ్‌లు కందూరి కనుకవ్వ, మహిపాల్, చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రభుత్వం బీఆర్ఎస్


స్ప్రింక్లర్లు అందిస్తున్న దృశ్యం

సిద్దిపేటరూరల్: రాష్ట్ర ఏర్పాటు నుంచి ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ రైతు ప్రభుత్వంగా మారుతుందని ఎంపీపీ బాలమల్లు అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాలగొంది గ్రామంలో 106 మంది రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హరీశ్, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, హార్టీకల్చర్ అధికారి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం


దుబ్బాకటౌన్: మున్సిపల్ చైర్‌పర్సన్ వనితతో కౌన్సిలర్లు, మహిళా సిబ్బంది


ములుగు(గజ్వేల్): తున్కిబొల్లారంలో..


మిరుదొడ్డి(దుబ్బాక): గురుకుల బాలుర ఉన్నత పాఠశాలలో..


చిన్నకోదూరు(సిద్దిపేట):సీడీపీఓను సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

జిల్లా వ్యాప్తంగా బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మహిళా ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమాజంలో మహిళ పాత్ర ఎనలేనిదని పలువురు కొనియాడారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతి ఒక్కరూ వారిని గౌరవించాలని పిలుపునిచ్చారు.


హుస్నాబాద్: విక్టరి చూపిస్తున్న మహిళలు


నంగునూరు(సిద్దిపేట): కేక్ కట్ చేస్తున్న మహిళలు, విద్యార్థులు


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన సిబ్బంది


గజ్వేల్‌రూరల్: రామకోటి రామరాజు వేసిన చిత్రం


కొండపాక(గజ్వేల్): రవీంద్రనగర్‌లో..


దుబ్బాకరూరల్: ఎంపీపీని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్


గజ్వేల్‌రూరల్: గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో..

ఉత్తమ ఫలితాలు సాధించాలి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫెయిర్ వేల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని, భవిష్యత్‌లో ఈ కళాశాలలో చదివిన విద్యార్థినులు ఏ హోదా ఉన్నా ఇక్కడి కళాశాలను మరవకుండా కళాశాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని చైర్‌పర్సన్ రజిత కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, కళాశాల ప్రిన్సిపాల్ నల్లా రాంచంద్రారెడ్డి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని మర్పడ్గ గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న రెడ్డి సంఘం భవన నిర్మాణానికి బుధవారం ఆ సంఘం అధ్యక్షుడు దొంతి నర్సింహ్మారెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బొంతల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు చిటుకుల నర్సింహ్మారెడ్డి, ఏర్వ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

‘ఆరోగ్య మహిళ’తో భరోసా

వర్గల్(గజ్వేల్): మహిళలు వివిధ రుగ్మతల బారిన పడకుండా సంరక్షించేందుకు ప్రభుత్వం ‘ఆరోగ్య మహిళ’ కార్యక్రమం ప్రారంభించిందని గడా ఓఎస్డీ ముత్యంరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వర్గల్ ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయరాణి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారి, ఆస్పత్రి సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): మహిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రారంభించిందని లింగాల నిర్మల అన్నారు. బెజ్జంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కవిత, వైద్యాధికారి వినోద్‌బాబ్జి, సర్పంచ్ మంజుల, మండల కోఆప్షన్ సభ్యుడు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం మీర్జాపూర్ ప్రభుత్వ


హుస్నాబాద్‌రూరల్: మీర్జాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో..

ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలకు కావాల్సిన వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తారని అందరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ తరాల లత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యాధికారి రజిత చేతుల మీదుగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా ఆర్యోగ కేంద్రంలో

జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు, ప్రజాప్రతినిధులు


వర్గల్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గడా అధికారి ముత్యంరెడ్డి


మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలో..

ప్రతి మంగళవారం మహిళలకు వివిధ రకాలపై పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బోప్ప కనకమ్మనాగయ్య, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో ఆత్మవిశ్వాసం పెంపు

జెడ్పీ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ

సిద్దిపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వివిధ సంక్షేమ పథకాలతో మహిళల్లో ఆత్మవిశ్వాసం తొనికిసలాడుతోందని, తెలంగాణ వచ్చాకే మహిళల్లో ఆత్మవిశ్వాసం, హక్కులు, బాధ్యతలపై అవగాహన పెరిగిందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చిన్నగుండవెళ్లిలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, పోలీస్ కమిషనర్ శ్వేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ మాట్లాడుతూ.. మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నేడు అన్ని రంగాలలో మహిళలు తమ ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల మహిళా రుణాల వడ్డీని తిరిగి ఖాతాల్లో


సిద్దిపేటరూరల్: మాట్లాడుతున్న సీపీ శ్వేత

జమ చేస్తుందన్నారు.

సమానత్వ సమాజాన్ని నిర్మించాలి: సీపీ శ్వేత

మహిళా సంక్షేమం, సాధికారిత, భద్రత అనేది అందరిదనీ పోలీస్ కమిషనర్ శ్వేత అన్నారు. మహిళలు, పురుషులు తమ హక్కులు, సమానత్వం పరస్పరం గుర్తించి గౌరవించాలన్నారు. చిన్నతనం నుంచే ఆడపిల్లలకు భయం చెప్పడమే కాకుండా మగపిల్లలకు కూడా భయం పెట్టేలా తల్లితండ్రులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్, ఎంపీపీ శ్రీదేవిచందర్‌రావు, ఏపీఎం విజయనిర్మల, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలి

రాయపోల్ మండల సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి

దుబ్బాక: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి హాజరయ్యారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు నివేదిక రూపంలో మూడు నెలలుగా జరిగిన అభివృద్ధి పనులను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. మల్లన్న సాగర్ కాల్వల నిర్మాణంలో మండల పరిధిలో భూములు కోల్పోయిన రైతులకు సాగు నీరు అందకుండా పోతుందని వడ్డేపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ సభ దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి స్పందించి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామన్నారు. గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టిన బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్రామాలకు అనువుగా ఉన్న ఆర్టీసీ


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

బస్సులు ఇప్పుడు రాకపోకలను నిలిపివేయడంతో ప్రయాణికులతో పాటు విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజాప్రతినిధులు ఆర్టీసీ అధికారుల తీరును నిరసించారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ మున్నయ్య, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

ఎమ్మెల్యే రఘునందన్‌రావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు బీజేపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ బూత్ స్వశక్తి కరణ్ అభియాన్, భారత రాష్ట్రపతి ప్రసంగం కార్యక్రమంలో భాగంగా బూత్‌స్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికబద్ధంగా ముందుకు పోతుందన్నారు. ఇప్పటికే పార్టీ బలోపేతంగా తయారైందని మరింతగా రాటుదేలే శక్తిగా తయారు చేసేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అంకితభావంతో పార్టీ అభివృద్ధికి కంకణబద్ధులు కావాలన్నారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, బాలేష్‌గౌడ్, సంతోష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నంగునూరు(సిద్దిపేట): స్వపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రాజగోపాల్‌పేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం తిరుపతి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

విద్యార్థులకు సన్మానం

దుబ్బాకటౌన్: జిల్లాస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి అవార్డులు సాధించిన దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులను మున్సిపల్ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థులకు చాక్లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

మహిళల ఆరోగ్య సంరక్షణకు చర్యలు

దుబ్బాకరూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా ఆరోగ్యం, ఇంటింటా సౌభాగ్యం పోస్టర్‌ను ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్‌లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. మహిళలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. తిమ్మాపూర్ ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్యాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మహిళలకు వైద్య పరీక్షలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత, హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ భార్గవి, సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ మాధవి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులకు మజీద్ కమిటీ అండ

దుబ్బాకటౌన్: ముస్లిం విద్యార్థుల ఉన్నత చదువులకు మజీద్ కమిటీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని దుబ్బాక మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖలీల్ అన్నారు. జామా మసీద్‌లో షబ్బే బరత్ పురస్కరించుకొని విద్యార్థులతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతితో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. పిల్లల చదువును ప్రోత్సహించేందుకు మసీద్ కమిటీ ముందుంటుందన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో మసీద్ పెద్దలు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించాలి

జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి

హుస్నాబాద్: అభం శుభం తెలియని చిన్నారులను చిదిమేస్తూ వారి బంగారు జీవితాలను బుగ్గిపాలు చేస్తున్న కామాంధుల బారి నుంచి బాలికలను, మహిళలను రక్షించుకొని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు 5కే రన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ.. యువత సన్మార్గం వైపు పయనించాలన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ అధ్య


విజేతలతో ప్రజాప్రతినిధులు, అధికారులు

క్షుడు ఆకుల వెంకట్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజని, సీఐ ఎర్రల కిరణ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, ఎస్సై మహేశ్, కౌన్సిలర్లు పెరుక భాగ్యరెడ్డి, చిత్తారి పద్మ, కొంకట నళినిదేవి, సరోజన, వ్యాయామ ఉపాధ్యాయులు జంగపల్లి వెంకటనర్సయ్య, చింతకింది శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థినిలకు చేయూత

గజ్వేల్: గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామానికి చెందిన ఇద్దరు పేద విద్యార్థినిలకు మనం ఫౌండేషన్ అండగా నిలిచింది. గ్రామానికి చెందిన పూజిత, నిఖితలు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలో జీఎన్ఎమ్ కోర్సు చదువుతున్నారు. వీరికి ఫీజులు చెల్లించడానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఉందని తెలుసుకున్న పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం గ్రామానికి వెళ్లి వారి తల్లిదండ్రులకు రూ.20వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గొడుగు స్వామి, ఉపాధ్యక్షుడు యాదగిరి, కోశాధికారి ఆంజనేయులు, ప్రతినిధి


ఆర్థికసాయం అందజేస్తున్న ప్రతినిధులు

సత్యనారాయణచారి, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కోమటిబండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రమేశ్ పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలు

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని గిరాయిపల్లి గ్రామంలో లోక కల్యాణం కోసం చేపట్టిన మల్లికార్జునస్వామి సహిత నవగ్రహ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాన్ని బుధవారం ఉదయం 7:55 నిమిషాలకు ఉత్తర నక్షత్రయుక్త మీన లగ్న పుష్కరాంశ సుముహూర్తమున అత్యంత వైభవంగా బ్రాహ్మణోత్తముల మంత్రోచ్చారణలతో జరిపించారు. ఈ సందర్భంగా శాంతి కల్యాణం, మహాపూర్ణాహుతి, గ్రామ బలి, ఉత్సవ ముగింపు వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మూడురోజుల పాటు సాగిన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. అనంతరం అన్నదాన వితరణ చేశారు.


పూర్ణాహుతి నిర్వహిస్తున్న గ్రామస్తులు

నేడు వారసంత బహిరంగ వేలం

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలో 2023–2024 సంవత్సరానికి గాను ప్రతి శుక్రవారం నిర్వహించే వారసంత ఫీజులు వసూలు చేసేందుకు గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు వేలం పాటను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు గుత్తేదారుల నుంచి 13 దరఖాస్తులు స్వీకరించినట్లు కమిషనర్ పేర్కొన్నారు.